RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 47 పేజీలు - 04 వెల - 04/- గురువారం 21 నవంబర్ 2024

# ఆడబిడ్డల జోలికి వస్తే ఖబడ్దార్

## అసెంబ్లీలో సీఎం వార్నింగ్



- నేరాలు చేస్తే తాట తీస్తాం.. బెల్ట్ షాపు పెడితే బెల్ట్ తీస్తాం
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఎన్డీఏ లక్ష్యం
- గత ప్రభుత్వం పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసింది
- పాత లెక్కలన్నీ తీస్తున్నాం.. ఎవ్వరినీ వదలం
- ₹10లక్షల కోట్లు అప్పులున్నాయి
- తవ్వే కొద్దీ అక్రమాలు వెలుగు చూస్తున్నాయి
- అసెంబ్లీలో స్పష్టం చేసిన ముఖ్యమంత్రి

2లో

# చంద్రబాబులో ఎప్పటికీ మార్పురాదు

**: వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు**

**చంద్రబాబు అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని మండిపాటు**

**అప్పుల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం**



అమరావతి, నవంబర్ 20ఆంధ్ర ప్రగతి: చంద్రబాబు అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని... ఆయనలో ఎప్పటికీ మార్పు రాదని మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు అబద్ధాలనే నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. హామీలు అమలు చేయలేకనే చంద్రబాబు బడ్జెట్‌ను ఆలస్యం చేశారని విమర్శించారు. బడ్జెట్‌ను ప్రవేశపెడితే రాష్ట్రానికి ఉన్న అప్పులను చూపించవలసి ఉంటుందన్నారు. అప్పుల విషయంలో చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయనకు ఎల్లో మీడియా తోడైందని మండిపడ్డారు. కాగ్ రిపోర్ట్‌పై కూడా చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారన్నారు.

మిగతాది 2లో...



## ఎమ్మెల్యేలను గెలిపించుకోలేని జగన్.. ప్రతిపక్ష హోదా అడగడం సిగ్గుచేటు

**అసెంబ్లీకి వెళ్లని జగన్ కు ఎమ్మెల్యే పదవి ఎందుకని ప్రశ్నించిన షర్మిల**

**కడప్ స్టీల్ ప్లాంట్ కు జగన్, అవినాశ్ ఏం చేశారని ప్రశ్న**

2లో

# కర్నూలులో హైకోర్టు బెంచ్

**ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు**

**క్రీడా, పర్యాటక నూతన విధానాలకు కేబినెట్ ఆమోదం**

**పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదాప్రతిపాదనకు ఆమోదం**

**కొత్త క్రీడా పాలసీకి కేబినెట్ ఆమోదం**



అమరావతి, నవంబర్ 20ఆంధ్ర ప్రగతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఈరోజు సాయంత్రం ఏపీ కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. క్రీడా, పర్యాటక నూతన విధానాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కేబినెట్ భేటీలో పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించింది. జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్ఫ్రా, ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ 2019 రిపీట్ చేయాలని ప్రతిపాదించారు. 2024-25 కొత్త క్రీడా పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లో చైర్మన్లపై అవిశ్వాసం పెట్టే అంశంపై చట్ట సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల నుంచి రెండేళ్లకు సవరించింది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ పేరును ఈగల్‌గా మారుస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.

మిగతాది 2లో...



2లో

## వాలంటీర్లే లేరు.. వాళ్లకు జీతాలు ఎలా చెల్లించాలి?

**: మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



2లో

## సర్వీస్ ఇనాం భూములకు హక్కులు కల్పించే దిశగా నిర్ణయం తీసుకుంటాం

**: ఏపీ మంత్రి అనగాని**

వృత్తి పనుల వారికి గతంలో సర్వీస్ ఇనాం భూముల కేటాయింపు

సాగు చేసుకోవడం తప్ప ఎలాంటి హక్కులు లేని వైనం

రాష్ట్ర వ్యాప్తంగా లక్షన్నర ఎకరాల సర్వీస్ ఇనాం భూములు

# రెండేళ్లలో కలుషిత నీరు మాట వినిపడకుండా చేస్తాం

**జల్ జీవన్ మిషన్ తో అన్నిగ్రామాలకు స్వచ్ఛమైన నీరు : పవన్ కల్యాణ్**

అమరావతి, నవంబర్ 20ఆంధ్ర ప్రగతి:

రక్షిత మంచి నీరు.. ప్రతిఒక్కరి హక్కు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. జలజీవన్ మిషన్‌పై శాసనసభలో పశ్నోత్తరాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ప్రతి ఇంటికి తాగు నీరందిస్తామని భరోసా ఇచ్చారు. జలజీవన్ మిషన్ అమలులో ఏపీ దేశానికే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.

ఒక ఉద్ధానంలోనే కాదు.. రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో కిడ్నీ బాధితులు ఉన్నారని వెల్లడించారు పవన్ కల్యాణ్.. .. జలజీవన్ మిషన్ కు కమిటెడ్ లీడర్ షిప్ కావాలన్నారు.. కలుషిత నీరు తాగి కిడ్నీ సమస్యలతో బాధపడేవారు పెరిగారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.. కలుషిత నీరు అనే మాట వినపడకుండా చేస్తామని.. కిడ్నీ సమస్యలు తగ్గిస్తామని చెప్పారు. చాలా ఆర్వో ప్లాంట్లు పాడైపోయాయని సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా, వాటిని పునరుద్ధరిస్తామని తెలిపారు. మార్చి 2027లో జలజీవన్ మిషన్ పూర్తయిపోవాలి.. ఈ లోపు ప్రతీ ఒక్కరికీ స్వచ్ఛమైన నీరు



అందాలని స్పష్టం చేశారు.. కాగా, అన్నమయ్య జిల్లాలో ఒక దళిత పెద్దావిడ నీళ్లివ్వమని అడిగితే నాకు కన్నీళ్లు వచ్చాయి అంటూ ఆ ఘటనను అసెంబ్లీలో గుర్తుచేసుకున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

## వాలంటీర్ వ్యవస్థ లేదనడం దారుణం

**: బొత్స సత్యనారాయణ**



4లో

వాలంటీర్ల వ్యవస్థ మనుగడలో లేదన్న మంత్రి బాల వీరాంజనేయస్వామి

వాలంటీర్ల రెన్యువల్ జీవోను కూటమి ప్రభుత్వం ఇవ్వొచ్చు కదా అన్న బొత్స

వాలంటీర్లను ప్రభుత్వం మోసం చేసిందన్న రామసుబ్బారెడ్డి

# ఆడపిల్లల జోలికి వస్తే ఖబడ్దార్

అమరావతి, నవంబర్ 20ఆంధ్ర ప్రగతి:
గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాన్ని తాను ఎన్నడూ మరిచిపోనని, ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపారు. "నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పూ చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగలుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయినా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని.. అప్పులపై లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని అన్నారు. "వైసీపీ పాలనలో నా కుటుంబంపై ఆరోపణలు చేశారు. అధికారం కొత్త కాదు.. కేంద్ర రాజకీయాలు నాకు కొత్త కాదు. రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో సంక్షేమం మొదలుపెట్టాం. రూ.30 తో మొదలైన పెన్షన్... ఇప్పుడు రూ.4 వేలు చేశాం" అని అన్నారు. పేదల కోసం అనేక సంస్కరణలు, పథకాలు తీసుకొచ్చామని వెల్లడించారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీదే అని అన్నారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో 120 సంక్షేమ పథకాలు ప్రారంభించామని తెలిపారు. ఏపీలో సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం తనకు ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 150 రోజులు పూర్తి అయ్యిందని.. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేసిన పనులు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతిక్షణం ప్రజల కోసమే పరితపిస్తా అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 101 అన్నా క్యాంటీన్‌లు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. బెజవాడలో వరద సమయంలో రూ.500 కోట్ల విరాళాలు వచ్చాయని.. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు కూడా స్పందించారన్నారు. ఏపీలో బుక్ చేసుకున్న వారందరికీ గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను వేసింది కానీ.. చెత్త ఎత్తలేదని విమర్శించారు. ఏపీలో 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పెరుకుపోయిందని తెలిపారు. "మేం చెత్తపన్ను రద్దు చేశాం.. చెత్తను తీయిస్తున్నాం" అని తెలిపారు. అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని.. అయినా కూడా అమరావతికి పూర్వవైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. పెట్టుబడులు ఆకర్షించడానికి చేయాల్సిన పనులు చేస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో రోడ్లన్నీ గుంతలు పెట్టి వెళ్లారని మండిపడ్డారు. గ్రామాల్లో ఉండాలంటే ప్రజలకు కూడా విరక్తి పుట్టే పరిస్థితి వచ్చిందన్నారు. రోడ్ల గుంతలు పూడ్చడానికి రూ.860 కోట్లు విడుదల చేశామన్నారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు తయారుచేస్తామని వెల్లడించారు. రోడ్ల నిర్మాణానికి వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్నామన్నారు. రూ.75 వేల కోట్లతో ఏపీలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని.. రూ.30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అమరావతి రైల్వే లైన్‌కు కూడా కేంద్రం సహకరించిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని.. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామన్నారు. ఏపీలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్‌టీపీసీ, జెన్‌కో జాయింట్ వెంచర్‌తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని.. రూ.65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందన్నారు. రిలయన్స్ బయోగ్యాస్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. కరుడుగట్టిన నేరస్తులకు ఏపీలో స్థానం లేదన్నారు. ఆడబిడ్డల జోలికి వస్తే ఏం చేయాలో అది చేస్తామని.. ఆడబిడ్డల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వల్లే అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని.. నేరాలు చేస్తే తాట తీస్తామని, దోషులకు శిక్షల విషయంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# వాలంటీర్లే లేరు.. వాళ్లకు జీతాలు ఎలా చెల్లించాలి?

## : మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

**వాలంటీర్ల వ్యవస్థ మనుగడలో లేదన్న మంత్రి**

**2023 ఆగస్ట్ నుంచి వాలంటీర్ల వ్యవస్థ ఉనికిలో లేదని వ్యాఖ్య**

**ఎన్నికలకు ముందు వాలంటీర్లతో రాజీనామాలు చేయించారన్న మంత్రి**



అమరావతి, నవంబర్ 20ఆంధ్ర ప్రగతి:
ఏపీలో వాలంటీర్ల కథ ముగిసిందనే చెప్పుకోవాలి. రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ మనుగడలో లేదని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను రెన్యువల్ చేయలేదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఆ వ్యవస్థ కనుమరుగైపోయిందని అన్నారు. ఎన్నికల సమయంలో వాలంటీర్లకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నించిందని బాలవీరాంజనేయస్వామి తెలిపారు. కానీ, లేని వాలంటీర్లకు జీతాలు ఎలా ఇవ్వాలని ప్రశ్నించారు. వాలంటీర్లు విధుల్లో ఉంటే వారిని కొనసాగించేవాళ్లమని చెప్పారు. 2023 ఆగస్ట్ నుంచి వాలంటీర్ల వ్యవస్థ ఉనికిలో లేదని తెలిపారు. ఎన్నికలకు ముందు వారితో రాజీనామా చేయించారని... ప్రస్తుతం రాష్ట్రంలో వాలంటీర్లు లేరని చెప్పారు. 2023 ఆగస్ట్ వరకు వాలంటీర్లను కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని... 2023 సెప్టెంబర్ లో వారిని కొనసాగించే జీవో ఇవ్వలేదని తెలిపారు. వారిని కొనసాగిస్తున్నట్టు జీవో ఇచ్చిఉంటే వారి జీతాలను కూడా పెంచేవాళ్లమని చెప్పారు. అయితే, వాలంటీర్ల వ్యవస్థపై తమకు విశ్వాసం ఉందని ఆయన చెప్పడం గమనార్హం. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో వాలంటీర్ల గురించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈమేరకు స్పష్టతనిచ్చారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు

(మొదటి పేజి తరువాయి)

కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు కోసం ప్రక్రియ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా గళంలో ఇచ్చిన హామీ మేరకు హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు సర్కార్ పేర్కొంది. ఈ మేరకు సీఎం కార్యాలయం నుంచి న్యాయశాఖకు వచ్చిన లేఖతో ప్రక్రియను న్యాయశాఖ మొదలుపెట్టింది. బెంచ్ ఏర్పాటుకు సంబంధించి హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్‌కు న్యాయశాఖ కార్యదర్శి సునీత లేఖ రాశారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలు కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి హైకోర్ట్‌లో దాఖలైన కేసులు వివరాలు ఇవ్వాలని న్యాయశాఖ కార్యదర్శి కోరారు. బెంచ్ ఏర్పాటు చేయాలంటే ఈ నాలుగు జిల్లాల నుంచి 1/3 కేసులు ఉండాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర మొత్తం జనాభాలో 4.95 కోట్లు ఉండగా అందులో రాయలసీమలో రీజియన్‌లో 1.59 కోట్ల మంది ఉన్నారని అధికారులు పేర్కొన్నారు. అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో 25 శాతం మంది ఈ రీజియన్‌లో ఉన్నారని ప్రభుత్వం వెల్లడించింది. దేశంలో ఇప్పటికే 7 రాష్ట్రాల్లో హైకోర్ట్ బెంచ్‌లు ఏర్పాటు చేశారని అధికారులు గుర్తుచేశారు. రాయలసీమ రీజియన్ నుంచి నేరుగా రాజధానికి వచ్చేందుకు రవాణా సౌకర్యం కూడా సరిగా లేదని అధికారులు పేర్కొన్నారు. హైకోర్ట్‌లో ఈ రీజియన్ నుంచి వచ్చిన కేసుల్లో రెండు లేదా మూడు ఏళ్ల కంటే పెండింగ్‌లో ఉన్న వివరాలు కూడా ఇవ్వాలని అధికారులు కోరారు. దీనిపై సమగ్ర సమాచారం ఇవ్వాలని హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్‌ను న్యాయశాఖ కార్యదర్శి సునీత కోరారు. ఇటీవల న్యాయశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్ష సమావేశంలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని అన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు, మంత్రివర్గ సమావేశంలో దీనిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నట్లు వెల్లడించారు. జూనియర్ న్యాయవాదులకు గౌరవ వేతనం కింద నెలకు రూ.10 వేలు అందిస్తామని చెప్పారు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన ఈ హామీని అమలుచేసే ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

## ఎమ్మెల్యేలను గెలిపించుకోలేని జగన్..

# ప్రతిపక్ష హోదా అడగడం సిగ్గుచేటు

నవంబర్ 20ఆంధ్ర ప్రగతి:
తన అన్న, వైసీపీ అధినేత జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష హోదాకు అవసరమైనంత మంది ఎమ్మెల్యేలను కూడా గెలిపించుకోలేని జగన్... ప్రతిపక్ష హోదా అడగడం సిగ్గుచేటని అన్నారు. అసెంబ్లీకి వెళ్లని జగన్ కు ఎమ్మెల్యే పదవి ఎందుకని ప్రశ్నించారు. కడప స్టీల్ ప్లాంట్ కోసం జగన్, కడప వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. ఇలాంటి నాయకులను ఎన్నుకునే ముందు ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. కడపలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కడప స్టీల్ ప్లాంట్ కేవలం శంకుస్థాపనలకే పరిమితమయిందని షర్మిల అన్నారు. పేదల కోసం, కడప ప్రాంతం అభివృద్ధి కోసం వైఎస్సార్ దీన్ని తీసుకొచ్చారని చెప్పారు. ఈ ప్లాంట్ ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే అవకాశం ఉందని అన్నారు. వైఎస్ చనిపోయిన తర్వాత వచ్చిన నాయకులందరూ కడప స్టీల్ ప్లాంట్ ఊసే లేకుండా చేశారని విమర్శించారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ కూడా కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని విస్మరించారని షర్మిల దుయ్యబట్టారు. మూడేళ్లలో స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టి తన చిత్తశుద్ధిని నిరూపించుకుంటానని ఆస్కార్ లెవెల్లో జగన్ డైలాగులు చెప్పారని ఎద్దేవా చేశారు. పదేళ్లుగా కడప ఎంపీగా ఉన్న అవినాశ్ రెడ్డి స్టీల్ ప్లాంట్ కోసం పార్లమెంటులో ఏం చేశారని నిలదీశారు. స్టీల్ ప్లాంట్ కేవలం శంకుస్థాపనలకే పరిమితమయిందని అన్నారు. ఇది శంకుస్థాపనల ఫ్యాక్టరీగా, టెంకాయలు కొట్టే ప్రాజెక్ట్ గా మారిందని చెప్పారు. 'చేయాలి చెల్లి పెళ్లి మళ్లీ మళ్లీ' అన్నట్టుగా తయారయిందని ఎద్దేవా చేశారు. మీడియా ముందు టెంకాయలు కొట్టి నిరసన వ్యక్తం చేశారు.

# చంద్రబాబులో ఎప్పటికీ మార్పురాదు

(మొదటి పేజి తరువాయి)

చంద్రబాబును బొంకుల బాబు అని ఎందుకు అనకూడదని ఎద్దేవా చేశారు. గతంలో చంద్రబాబు దిగిపోయే నాటికే పరిమితికి మించి అప్పులు చేశారని, ఆరోగ్యశ్రీ సహా వివిధ బకాయిలు ఉన్నాయని తెలిపారు. చంద్రబాబు హయాంలో 19 శాతం అప్పులు పెరిగితే, తమ హయాంలో 15 శాతం మాత్రమే పెరిగాయన్నారు.వైసీపీ అధికంగా అప్పులు చేసిందని చంద్రబాబు చెబుతున్నారని, కానీ ఇందులో రెండేళ్లు కరోనా కాలం ఉందని గుర్తు చేశారు. చంద్రబాబు ఏం చెప్పినా వక్రీకరనే ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని తాము రూ.25 లక్షలకు పెంచామన్నారు. తమ హయాంలో చేసిన పనులను కూడా చంద్రబాబు టీడీపీ హయాంలో చేసినట్లుగా చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ కింద తాము ఖర్చు చేసిన రూ.3,762 కోట్లను తమ హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం కింద ఖర్చు చేసినట్లు చూపించుకున్నారని ఆరోపించారు.

## శ్రీ శృంగేరి శారదా పీఠాన్ని దర్శించుకున్న వైఎస్ జగన్



విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్‌లోని శ్రీ శృంగేరీ శారదా పీఠంలో జగద్గురువులు శ్రీ విధుశేఖర భారతి స్వామీజీని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి దర్శించుకున్నారు. మంగళవారం విజయవాడలో పర్యటించిన జగన్ బీఆర్‌టీఎస్ రోడ్‌లోని శ్రీ శృంగేరీ శారదా పీఠంలో జగద్గురువులు శ్రీ విధుశేఖర భారతి స్వామీజీని కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ పర్యటనలో వైయస్ జగన్‌తో పాటు స్వామీజీని కలిసిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైఎస్సార్‌సీపీ విజయవాడ ఈస్ట్ ఇంచార్జ్ దేవినేని అవినాష్, పలువురు నాయకులు ఆశీర్వచనం తీసుకున్నారు.

# సర్వీస్ ఇనాం భూములకు హక్కులు కల్పించే దిశగా నిర్ణయం తీసుకుంటాం

## : ఏపీ మంత్రి అనగాని

**వృత్తి పనుల వారికి గతంలో సర్వీస్ ఇనాం భూముల కేటాయింపు**

**సాగు చేసుకోవడం తప్ప ఎలాంటి హక్కులు లేని వైనం**

**రాష్ట్ర వ్యాప్తంగా లక్షన్నర ఎకరాల సర్వీస్ ఇనాం భూములు**



అమరావతి, నవంబర్ 20ఆంధ్ర ప్రగతి:
ఏపీలో సర్వీస్ ఇనాం భూములకు హక్కులు కల్పించే దిశగా త్వరలోనే నిర్ణయం తీసుకోబోతున్నట్టు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వృత్తి పనుల వారికి గతంలో సర్వీస్ ఇనాం భూములు కేటాయించారు. లబ్ధిదారులు ఆ భూములను సాగు చేసుకోవడం తప్ప వాటిపై వారికి ఎలాంటి హక్కులు లేవు. ఆ భూములపై వారికి హక్కులు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలో జరగబోయే కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సర్వీస్ ఇనాం భూములు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్షన్నర ఎకరాలు ఉండొచ్చని మంత్రి తెలిపారు. నగరాలు, పట్టణాల్లో 40 నుంచి 50 గజాల్లో కట్టుకున్న ఇళ్లలో కొన్ని 22ఏ నిషేధ జాబితాలో ఉన్న విషయంపై మాట్లాడుతూ ఆ సమస్య ఎక్కడెక్కడ ఏ మేరకు ఉందో ఎమ్మెల్యేలు తమ దృష్టికి తీసుకురావాలని... తాము పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# ఎనిమిదవ రోజుకు చేరిన ఏపీ అసెంబ్లీ సమావేశాలు

## ప్రశ్నోత్తరాల సమయంలో అయోమయం

అమరావతి, నవంబర్ 20ఆంధ్ర ప్రగతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. సభ మొదలవగానే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. అయితే ప్రశ్నోత్తరాల విషయంలో సభలో అయోమయం నెలకొంది. ఒక శాఖకు సంబంధించిన ప్రశ్నలు వేరే శాఖలకు వెళ్లడంపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఉభయసభల్లో మంత్రికి ఒకే ప్రశ్న రావడంపైనా మండిపడ్డారు స్పీకర్. ఈ అయోమయానికి కారణం అధికారుల నిర్లక్ష్యమే స్పీకర్ ఆగ్రహించారు. అధికారులు తమ శాఖకు వచ్చిన ప్రశ్నలను వేరే శాఖలకు ఎలా పంపుతారంటూ స్పీకర్ ప్రశ్నించారు. ఇళ్ళ స్థలాల, ఇళ్లు పంపిణీకి సంబంధించిన ప్రశ్న రెవెన్యూకు ఎలా వేస్తారని స్పీకర్ అడిగారు. అధికారులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే గోదావరి పుష్కరాల పనులు విషయంలో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుకు ప్రశ్న వెళ్లింది. ఇదే సమయంలో మండలిలో గాలేరు నగరి, హంద్రీనీవా అనుసంధాన ప్రాజెక్టుపై ప్రశ్న ఇచ్చారు. దీనిపైనా స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకే మంత్రికి ఉభయసభల్లో ఎలా ప్రశ్న వేస్తారనే క్వశ్చన్ చేశారు. ఉభయ సభల్లో మంత్రికి ఒకే సమయంలో ప్రశ్న రావడంపై విస్మయం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరుతో ప్రశ్నత్తరాల సమయంలో సభలో కాసేపు అయోమయ పరిస్థితి నెలకొంది.కాగా.. శాసనసభ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇవ్వనున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతిపై సంతాప తీర్మానం చేయనున్నారు. రూల్ 344 కింద కూటమి ప్రభుత్వం 150 రోజుల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శాసన సభలో చర్చించనున్నారు. ఈరోజు సభలో పలు బిల్లులను కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నారు. విశాఖ రుషికొండపై నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై స్వల్పకాలిక చర్చ జరుగనుంది. అలాగే నూతన మద్యం పాలసీపై సభలో మంత్రి కొల్లు రవీంద్ర స్టేట్‌మెంట్ ఇవ్వనున్నారు.

# లా విద్యార్థినిపై అత్యాచారం కేసు... నలుగురు నిందితుల అరెస్ట్

**కేసులో ప్రధాన నిందితుడు వంశీ అరెస్ట్**

**అతనితో పాటు ముగ్గురు స్నేహితులను అరెస్ట్ చేసిన పోలీసులు**

విశాఖపట్నంలో న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం కేసులో పోలీసులు నలుగురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వంశీతో పాటు అతడి స్నేహితులు ఆనంద్, జగదీశ్, రాజేశ్‌లను పోలీసులు ఈ రోజు అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరిచారు. నిందితుల్లో ముగ్గురు లా చదువుతుండగా, మరొకరు ఓ ప్రైవేటు మోటార్స్ కంపెనీలో క్యాషియర్‌గా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.బాధితురాలిని ప్రేమ, పెళ్లి పేరుతో వంశీ దగ్గరై నమ్మించి మోసం చేశాడు. వంశీ ఆమెపై లైంగిక దాడి చేయడంతో పాటు తన స్నేహితులతో కలిసి కూడా అత్యాచారం చేశాడు. ఈ ఘటన కలకలం రేపింది.బాధితురాలు మధురవాడలోని ఎన్వీపీ లా కాలేజీలో థర్డ్ ఇయర్ చదువుతోంది. తన సహచర విద్యార్థి వంశీతో స్నేహం చేసింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించిన వంశీ... గత ఆగస్ట్ 10న ఆమెను కంబాలకొండకు తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత అదే నెల 13న తన స్నేహితుడు ఇంటికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఆ తర్వాత వంశీ స్నేహితులు ఆనంద్, రాజేశ్, జగదీశ్ కూడా ఆమెపై అత్యాచారం చేశారు. ఆ దృశ్యాలను తమ ఫోన్లలో చిత్రీకరించారు. ఆ తర్వాత ఆమెను బెదరిస్తూ పలుమార్లు అత్యాచారం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 21 నవంబర్ 2024

# చిన్న,వీధి వ్యాపారస్తుల జీవనోపాధికి రక్షణ కల్పించాలి

**-నంద్యాల జిల్లా చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం.**

**-పట్టణ వెండింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి. -గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 20:
నంద్యాల జిల్లా చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం స్థానిక మధుమణి సమావేశ భవనంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గుర్రాల రవికృష్ణ,గౌరవ సలహాదారుగా న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు, అధ్యక్షులుగా మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శిగా చిన్న మాతంగి ఉమా మహేష్, కోఆర్డినేటర్స్ గా ఆకుమళ్ళ రమేష్,శివరాం రెడ్డి, ఉపాధ్యక్షులుగా అజీజ్ ఖాన్, మద్దినేని వెంకటరమణ, కోశాధికారిగా ఎస్.ఎ.అలీమ్, సంయుక్త కార్యదర్శులుగా షేక్ ఖాజా హుస్సేన్, పిచ్చిక లోకేష్, మహబూబ్ బాషా (మున్నా), బాణాల వెంకటేశ్వర్లు ఆచారి, కార్యవర్గ సభ్యులుగా శివ ఆచారి, షేక్ పాంషావలి, గద్వాల బ్రహ్మయ్య, నిమ్మకాయల మహబూబ్ బాషా, పోతురాజు సంధ్యారాణి, గఫార్, వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్, దూదేకుల మస్తాన్,వడ్డే నాగరాజు, టి.వెంకటరమణ, వడ్డే పెద్దయ్య ఎన్నుకోబడ్డారు.
ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శి మాతంగి చిన్న ఉమా మహేష్ మాట్లాడుతూ చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమం కోసం, వారి హక్కులు కాపాడడం కోసం ఈ సంఘం కృషి చేస్తుందని ప్రకటించారు.2014 కేంద్ర వీధి వ్యాపారస్తుల జీవనోపాధి రక్షణ చట్టం స్ఫూర్తితో పనిచేస్తామని అన్నారు. ఈ చట్టం ప్రకారం ప్రతి పట్టణంలో పురపాలక,ట్రాఫిక్ పోలీస్, ప్రజా ప్రతినిధులు,వీధి వ్యాపారస్తుల ప్రతినిధులతో టౌన్ వెండింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ వెడ్డింగ్ కమిటీ ద్వారా మెప్మా ఆధ్వర్యంలో వీధి వ్యాపారస్తుల సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.పట్టణ కూడళ్లలో వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల నిత్యజీవితంలో చిన్న,వీధి వ్యాపారస్తులు ఒక అంతర్భాగం అన్నారు.అదే సమయంలో చిన్న,వీధి వ్యాపారులు ప్రజలకు,ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగించకుండా వ్యాపారాలు చేసుకోవాలని




పిలుపునిచ్చారు.వీధి వ్యాపారస్తులు జీవనోపాధి కోల్పోకుండా సహకరిస్తున్న మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్,పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరిలకు సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధి హామీ పనుల్లో వేతనదారుల సంఖ్యను పెంచండి.!

**-ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 20:
ఉపాధి హామీ పనుల్లో వేతనదారుల సంఖ్యను పెంచి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఏపీఓ, ఎంపిడిఓ లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాలు, ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జనార్ధన్ రావు, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, ఈఈ హరిహర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు పనులు కల్పించడంలో పగిడ్యాల, కొత్తపల్లి, ఆత్మకూరు, డోన్, బేతంచెర్ల తదితర మండలాలు పూర్తిగా వెనుకబడి ఉన్నాయని.... గ్రామాలకు వెళ్లి మోటివేట్ చేసి వేతన దారులకు పనులు కల్పించి వచ్చే వారానికి ప్రగతిని కనపర్చాలన్నారు. ప్రతి కుటుంబానికి వందరోజుల పని దినాలు కల్పించడంలో కూడా వెనుకబడి ఉన్నామన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కు సంబంధించి 2900 ఎకరాలకు గాను 2200




ఎకరాలు పూర్తి చేశారని మిగిలిన 700 ఎకరాలు పెండింగ్ లో వున్న మండలాలు వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామానికి రెండు చొప్పున ఫారం ఫాండ్స్, మండలానికి పది చొప్పున ఫిష్ ఫాండ్స్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. 850 పశువుల షెడ్ల నిర్మాణాలకు గాను 751 షెడ్లకు మాత్రమే పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేస్తే 327 షెడ్లు మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని మిగిలిన పశువుల షెడ్లు మూడు రోజుల్లో గ్రౌండింగ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తయిన పనులకు మెటీరియల్ కాంపోనెంట్ కింద ఎక్స్పెండిచర్ బుక్ చేస్తే నిధులు విడుదలవుతాయన్నారు. ఉపాధి వేతన దారులకు సరాసరి వేతన రేటు పెరిగేలా పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అడిగితే తప్ప పనులు చేయలేని దృక్పథాన్ని మార్చుకొని నిర్దేశించిన లక్ష్యంపై దృష్టి సారించి ప్రగతి కనపరచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి : జిల్లా కలెక్టర్
ఇళ్ల నిర్మాణాల స్టేజ్ కన్వర్షన్, పూర్తి చేయడంలో వెనుకబడి ఉన్నామని హౌసింగ్ డీఈలు, ఏఈలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి గృహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. 3862 గృహాలలో 3141 గృహాలు మాత్రమే పూర్తి చేశారని మిగిలిన గృహాలను వారం వారం స్టేజ్ కన్వర్షన్ కు తీసుకొస్తూ పూర్తి చేయాలన్నారు. దొర్నిపాడు, నంద్యాల, ఆత్మకూరు మండలాల్లో గృహ నిర్మాణాల్లో వెనుకబడి ఉన్నామన్నారు. మహానంది, మిడుతూరు, సిరివెళ్ల, వెలుగోడు మండలాల్లో 90 రోజుల హౌసింగ్ మ్యాండేస్ లో కూడా ఆశించిన మేర ప్రగతి లేదని క్షేత్రస్థాయిలో తిరిగి లబ్ధిదారులను మోటివేట్ చేస్తూ ప్రగతి తీసుకొస్తూ జిల్లాను మంచి స్థానంలో ఉంచాలని కలెక్టర్ హౌసింగ్ డిఈ, ఏఈ లను ఆదేశించారు.

# వి వో ఏలపై రాజకీయ వేధింపులు ఆపాలి

## వి వో ఏల మూడు సంవత్సరాల కాల పరిమితి రద్దు చేయాలి

**-రాజకీయంగా తొలగించిన వి వో ఏ లను వెంటనే ఉద్యోగాల్లోకి తీసుకోవాలి.**







ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:
వి వో ఎలా మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఏపీ వెలుగు వి వో ఏ (యానిమేటర్ల) ఉద్యోగుల సంఘం సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఈరోజు నంద్యాల పట్టణంలోని నూనెపల్లె బ్రిడ్జి నుండి భారీ ర్యాలీ గా నంద్యాల పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దాదాపు గంటసేపు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాకు ఏపీ వివోఏల సంఘం జిల్లా అధ్యక్షులు కే, సోమన్న అధ్యక్షతన జరిగిన ధర్నాకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వీ,యేసు రత్నం ఏపీ వెలుగు వివో ఏ యానిమేటర్ల సంఘం రాష్ట్ర కోశాధికారి ఏ, తిరుపతయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి వీ, బాల వెంకట్ శివరాం లు వి వో ఏ లా మూడు సంవత్సరాల కాల పరిమితి రద్దు చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని బకాయి పడ్డ వేత్తనాలు వెంటనే చెల్లించాలని, అక్రమంగా తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్రంలో 28 వేల మంది వి వో ఏలు పొదుపు సంఘాల మహిళలకు సేవలు అందిస్తున్నారని గత వైఎస్ఆర్ ప్రభుత్వం మూడుసంవత్సరాలు వివో ఏ గా తొలగించి వారిని వెంటనే తీసుకోవాలని 2019 నవంబర్లో జారీ చేశారని కాల పరిమితి సర్కులర్ రద్దు కోసం ఉద్యోగ భద్రత కోసం పాలసీ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం పేరుతో తొలగింపులు సాధనకై ఆందోళన దగ్గరికి మీ న్యాయమైన న్యాయమైన డిమాండ్లు డిమాండ్లు పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతమని చెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ జిల్లాలో వి వో ఏ లను దాదాపు 200 మందిని తొలగించారని ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న వివోఏ లను తొలగించడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. చేతనైతే కొత్త ఉద్యోగాలు సృష్టించుకోవాలని ఉన్నవాళ్లను అక్రమ తొలగింపులకు గురి చేయడం వల్ల డోన్ మండలంలో కొత్త బురుజు గ్రామంలో వెంకట్రామిరెడ్డి అనే వివో ఏ రాజకీయ వత్తులతో నువ్వు ఉద్యోగం మానుకో మా వాళ్ళు ఎక్కుతారు అని చెప్పడం వల్ల భాగోద్వేగానికి గురి అయి స్టాక్ వచ్చి చనిపోయాడని ఆ కుటుంబాన్ని ఎవరు కాపాడుతారని వారు అన్నారు. వెంకట్రాంరెడ్డి చనిపోవడానికి కారణమైన ఈ జిల్లాలోని వెలుగు అధికారులేనని అన్నారు వెలుగు మరియు రాజకీయ నాయకులలే బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని అక్రమంగా తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే సిఐటియు ఏపీ వెలుగు యానిమేటెడ్ ఉద్యోగుల సంఘం సిఐడియూ గా ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు ఏపీ వెలుగు యానిమేటర్ల సంఘం జిల్లా నాయకులు జిల్లా నాయకులు శంకరయ్య,నాగవర్ధన్, లక్ష్మీనారాయణ, గుండాలయ్య మధుశేఖర్, వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, మునిస్వామి, రమణ, లక్ష్మయ్య, శ్రీనివాసులు నాయకత్వం వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 500 మంది విఓఏ పాల్గొన్నారు అనంతరం,అనంతరం నంద్యాల డిఆర్ఓ శ్రీ రామ్ నాయక్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 20:
విద్యుత్ ప్రమాదాలు జరగకుండా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది సబ్ స్టేషన్ లో విద్యుత్ సిబ్బందితో విద్యుత్ ప్రమాదాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ.. మరమ్మతుల కోసం నాణ్యమైన పరికరాలను వినియోగించాలన్నారు. గ్రామాల్లో, పంట పొలాల వద్ద ప్రమాదస్థితిలో ఉండి కిందికి వేలాడుతు ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని, దీనికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని సూచించారు. సిబ్బంది నిర్లక్ష్యంగా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఈ మధు, లైన్ ఇన్స్పెక్టర్లు, శంకర్, నారాయణ రెడ్డి, లైన్ మెన్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంటకోత ప్రయోగాలతో దిగుబడులు అంచనా.

**-జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మండలం నవంబర్ 20:
మండల పరిధిలోని నెహ్రూనగర్ గ్రామంలో నంద్యాల జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ,గోస్పాడు మండల వ్యవసాయాధికారి జె స్వప్నిక ఆధ్వర్యంలో వరిలో పంటకోత ప్రయోగం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గతంలో రాయల్ కంపెనీకి సంబంధించి మైక్రో ఫుడ్ వాడటం వలన వరి పంట ఎత్తు పెరగడం లేదని దిగుబడి రాదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేయడం జరిగిందని,గతంలో జిల్లా వ్యవసాయాధికారి, శాస్త్రవేత్తలు పొలాలను పరిశీలించి పంటకోత ప్రయోగం ప్రకారం వచ్చే దిగుబడులను అంచనా వేయచ్చు అని రైతులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నెహ్రూనగర్ గ్రామంలో మైక్రోఫుడ్ వాడిన వరి పొలంలో పంటకోత ప్రయోగం నిర్వహించగా ఎకరానికి 40 బస్తాలు దిగుబడి వస్తాయని, అలాగే మైక్రోఫుడ్ వాడని పొలంలో పంట కోత ప్రయోగం నిర్వహించగా 43 బస్తాలు దిగుబడి రావటం జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ ఒక పొలం, ఇంకొక పొలానికి ఇలాంటి వ్యత్యాసం సర్వసాధారణమని రైతులకు సూచించారు.అలాగే జిల్లా వ్యాప్తంగా సరాసరి దిగుబడి 35 బస్తాలు వస్తాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జె స్వప్నిక, ఏఈఓ శివరామకృష్ణ, వి ఏఏ సుభాష్, గ్రామ రైతులు బైరెడ్డి శివారెడ్డి,మందా మోహన్ రెడ్డి, ఉమ్మారెడ్డి కొండారెడ్డి, పెసల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జోయా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 11 వార్డు చాంద్ బడా పారిశుద్ధ కార్మికులకు సన్మానం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 20:
జోయా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో తన కూతురి పుట్టిన రోజు సందర్భంగా 11 వార్డు చాంద్ బడా లోని పారిశుద్ధ్య కార్మికులకు శాలువాతో సన్మానం చేసి స్వీట్ మరియు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. జోయా హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు కరీముల్లా మాట్లాడుతు ప్రతిరోజు పారిశుద్ధ కార్మికులు సూర్యోదయం కాకముందే నిద్రలేచి పట్టణాలను మరియు మన వార్డులను శుభ్రపరచి మరియు మురికి కాలువలలోని చెత్తాచెదారాన్ని తొలగించి వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను అందరూ గుర్తించాలని కరోనా సమయంలో కూడా ఎంతో ముఖ్యపాత్ర పోషించిన పారిశుద్ధ కార్మికులను ప్రతి ఒక్కరు గౌరవించాలని అదేవిధంగా వారి ఆరోగ్య విషయంలో మరియు వారి సమస్యలపై ప్రభుత్వ అధికారులు మరియు ప్రజలు స్పందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ , శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్, 11 వార్డు సచివాలయ అడ్మిన్ సెక్రటరీ మక్బుల్ హుస్సేన్, శానిటేషన్ సెక్రటరీ సంజీవ, మరియు సచివాలయ సిబ్బంది, వార్డు పారిశుద్ధ కార్మికులు, జోయా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం



ఆంధ్ర ప్రగతి గోస్పాడు నవంబర్ 20: మండల పరిధిలోని నెహ్రూనగర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు క్రింద రూ 5 లక్షల తో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దారెడ్డి వెలుగొండారెడ్డి, తాడి రమణారెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని శివాలయం దగ్గర నుండి వేర్ హౌస్ వరకు ఉన్న రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసే పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు.రూ 5 లక్షలతో 100 మీటర్ల పొడవు,11 అడుగుల వెడల్పుతో దీన్ని నిర్మిస్తున్నామని తెలియజేశారు. అలాగే గతంలో కొన్నేళ్లుగా వర్షాకాలంలో ఈ ప్రాంతంలో రోజుల తరబడి నీరు నిలిచి అనేక ఇబ్బందులు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో,నంద్యాల శాసనసభ్యులు, రాష్ట్ర మైనారిటీ న్యాయశాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందించినందుకు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు బైరెడ్డి శ్రీనివాస రెడ్డి,ఉమ్మారెడ్డి కొండారెడ్డి, తాడి పక్కిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నంబర్ 20: రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నంద్యాల జిల్లాలో "సేఫ్ ఇండియా" కార్యక్రమం సందర్భంగా, నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, ట్రాఫిక్ సీఐ బి. మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో రామనాథ రెడ్డి నగర్ వున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ట్రాఫిక్ సీఐ బి. మల్లికార్జున గుప్తా విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సీట్ బెల్ట్ ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు






ప్రమాదాలకు దారితీస్తాయని వివరించారు, మరియు వారు వారి తల్లితండ్రులకు మరియు ప్రజలకు తెలియచెయ్యవలసిన బాధ్యత అని వారికి వివరించడము జరిగినది.
విద్యార్థులు ఈ అంశాలను సులభంగా గ్రహిస్తారు మరియు తమ తల్లిదండ్రులకు కూడా చేరుస్తారన్న నమ్మకంతో, వారి వద్దకు ప్రతి నియమాన్ని స్పష్టంగా వివరిస్తూ, రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రధాన అంశాలను చర్చించారు.
అవగాహన కార్యక్రమం అనంతరం, సుమారు 250 మంది విద్యార్థులతో స్కూల్ నుండి పద్మావతి నగర శ్రీనివాస సెంటర్ వరకు ర్యాలీ చేసి మానవహారము నిర్వహించారు. ర్యాలీ సమయంలో విద్యార్థులు రోడ్డు భద్రతకు సంబంధించిన నినాదాలు చేసారు. ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఈ ర్యాలీ ద్వారా స్థానిక ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యత తెలియజేయడం జరిగింది.
ప్రజలకు పూలతో సందేశం
ర్యాలీ ముగింపు సమయంలో విద్యార్థులు వాహనదారులకు రోజాపూలు అందించారు. ఈ సందర్భంగా, హెల్మెట్ ధరించడం, వేగం నియంత్రణ, డ్రైవింగ్ లైసెన్స్ అనుసరించడం, సురక్షిత డ్రైవింగ్ అవసరం గురించి ప్రజలకు వివరించారు.
ఈ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో మరియు సమాజంలో చైతన్యం పెంచడంలో విజయవంతమైన ప్రయత్నంగా నిలిచింది. నంద్యాల పట్టణ ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన ఇవ్వడమే కాకుండా, రోడ్డు భద్రత నియమాలను పాటించేలా ప్రేరణ పొందారు. ఈ కార్యక్రమము నందు నంద్యాల్ ట్రాఫిక్ సిఐ బి మల్లికార్జున గుప్తా మరియు ట్రాఫిక్ సిబ్బంది మరియు చైతన్య స్కూల్ సిబ్బంది ఏ.జి ఏం శ్రీ జి. సురేశ్, ప్రిన్సిపల్ విజయ లక్ష్మి , వైస్ ప్రిన్సిపల్ బి రాధ, డీన్ దస్తాగిరి, ప్రైమరీ ఇంచార్జ్ జి సరిత మరియు ఇతర సిబ్బంది పాల్గొని కార్య క్రమము విజయవంతము చేయడము జరిగినది.

## చిన్న పూదేళ్ళ ప్రభుత్వ పాఠశాలకు బీరువాలు అందించిన స్ఫూర్తి సేవా సమితి



ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 20: ప్యాపిలి మండలం, చిన్న పూదేళ్ళ ప్రభుత్వ పాఠశాలకు డోన్ పట్టణానికి చెందిన స్ఫూర్తి సేవా సమితి సభ్యులు దాతల సహకారంతో పాఠశాల అవసరాల కొరకు రెండు బీరువాలను అందించారు. పట్టణానికి చెందిన న్యూ నభి ఎంటర్ ప్రైజెస్ అధినేత స్వర్గీయ ఆలంకొండ మాబు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఒక బీరువాను అందివ్వగా, డోన్ ఆర్టీసీ ఉద్యోగిని శాంతమ్మ ఒక బీరువాను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కోసం బీరువాలను అందించిన దాతలకు, స్ఫూర్తి సేవా సమితి సభ్యులకు స్కూల్ టీచర్ల బృందం, స్కూల్ విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఉమాదేవి, ఉపాధ్యాయ బృందం, ఆర్టీసీ శాంతమ్మ, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, భాస్కర్ రెడ్డి, నారాయణ స్వామి, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా ముష్తాక్ అహ్మద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట ముస్లిం నేతలు




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 20: కూటమి ప్రభుత్వం ముస్లింలకు సముచిత స్థానాన్ని కలిపించి శ్రీ మౌలానా ముష్తాక్ అహ్మద్ ని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా నంద్యాలలోని ఆయన కార్యాలయంలో ఘనంగా సత్కరించడం జరిగింది.కష్టపడి అంకితభావంతో పనిచేసిన వారిని తెలుగుదేశం పార్టీ గుర్తిస్తుందనేదానికి నిదర్శనమే మౌలానా ముష్తాక్ అహ్మద్ గారికి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ పదవి రావడం.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి అబూబకర్ మండెం,పట్టణ మైనారిటీ సెల్ ప్రధానకార్యదర్శి ఎస్.కె కరీం,సీనియర్ నాయకులు 152బూత్ కన్వీనర్ అష్రఫ్ ఖాన్,జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ అబ్దుల్ వాహిద్ పాల్గొన్నారు.

## వాలంటీర్ వ్యవస్థ లేదనడం దారుణం

### : బొత్స సత్యనారాయణ

నవంబర్ 20ఆంధ్ర ప్రగతి: వాలంటీర్ల అంశం ఏపీ శాసనమండలిని కుదిపేసింది. ఈ ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో వాలంటీర్ల అంశాన్ని వైసీపీ లేవనెత్తింది. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ మనుగడలో లేదని చెప్పారు. 2023 ఆగస్ట్ లో వాలంటీర్ల వ్యవస్థ గడువు ముగిసిందని... ఆ తర్వాత గత వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను కొనసాగించే జీవో జారీ చేయలేదని చెప్పారు. లేని వాలంటీర్లకు జీతాలు ఎలా ఇస్తామని ప్రశ్నించారు. లేని వ్యవస్థను ఎలా కొనసాగిస్తామని అన్నారు. ఈ క్రమంలో వైసీపీ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... వాలంటీర్ల వేతనం రూ. 10 వేలకు పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని... ఇప్పుడు ఆ వ్యవస్థే లేదనడం దారుణమని అన్నారు. వాలంటీర్ల రెన్యువల్ జీవోను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇవ్వొచ్చు కదా? అని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యే రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ... వాలంటీర్ల విషయంలో వైసీపీ అనుమానాలే నిజమయ్యాయని చెప్పారు. వాలంటీర్లను చంద్రబాబు ప్రభుత్వం మోసం చేస్తుందని, ఆ వ్యవస్థను రద్దు చేసే కుట్ర జరుగుతోందని వైసీపీ చెపుతూనే వస్తోందని అన్నారు. ఇప్పుడు మంత్రి ఇచ్చిన సమాధానంతో ఆ కుట్ర నిజమేనని తేలిందని చెప్పారు.

## కార్తీకంలో నిత్య దీపోత్సవాలు

తిరుపతి, నవంబర్ 20ఆంధ్ర ప్రగతి:
వైష్ణవం, శైవం, శాక్తేయం తదితర సర్వ సంప్రదాయాలకు కార్తీకమాసం శ్రేష్టమైనది. ఈ మాసంలో దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వందల రెట్లు అధికంగా ఫలితం కలుగుతుందని స్వామిజీలు ఉద్ఘాటించారు. ఏటా తిరుపతిలో అత్యంత వైభవంగా కార్తీక మహాదీపోత్సవం నిర్వహిస్తారు. ఈ యేడు కూడా భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. ఇక తిరుమలతో పాటు, పద్మావతి అమ్మవారి దేవాలయ ప్రాంగణాల్లో నిత్యం దీపోతసవం కన్నుల పండువుగా సాగుతోంది. దపాన్ని వెలిగిస్తే మనలోని అజ్ఞానం అనే అంధకారం తొలగి జ్ఞానం అనే వెలుగు ప్రకాశిస్తుం దంటారు. పవిత్రమైన కార్తీక మాసంలో దీపోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.శివ కేశవుల వైశిష్ట్యం, దీపం ప్రాముఖ్యత, దీపారాధన వల్ల అజ్ఞానమనే చీకటిని పారద్రోలి ప్రజల హృదయాల్లో ఆధ్యాత్మిక జ్ఞానదీపాలు వెలిగించాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఈ సందర్భంగా భక్తులు ప్రార్థిస్తున్నారు. దైవనామాన్ని జపిస్తే దీర్ఘాయువు కలుగుతుందంటారు. దీపోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీనివాసుని కటాక్షం కలగాలని కోరుకుంటారు. కార్తీక పౌర్ణమి రోజున భక్తులతో దీప మంత్రం మూడుసార్లు పలికిస్తూ సామూహిక లక్ష్మీ నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఒక్కసారిగా చేసిన దీపారాధనతో తిరుపతి ప్రాంగణం వెలుగుతో నిండిపోయింది.

## రెడ్ క్రాస్ , శ్రీ కాత్యాయని మెడికల్స్ అండ్ సర్జికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరం

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 20: ఈనెల 23 శనివారం ఉదయం 9 గంటల నుండి బనగానపల్లె పెట్రోల్ బంకు సర్కిల్ నందు గల కాత్యాయని మెడికల్ అండ్ సర్జికల్ స్టోర్ ఆవరణమునందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బనగానపల్లె సబ్ బ్రాంచ్ మరియు శ్రీ కాత్యాయని మెడికల్ అండ్ సర్జికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరము మరియు 650 రూపాయల విలువగల ఉచిత ఎంఎంఆర్ టీకా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ శిబిరాన్ని గా" శ్రీమతి బీసీ ఇందిరమ్మ ప్రారంభిస్తారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల వైస్ చైర్మన్ మారుతి కుమార్ తెలిపారు.
ఈ సందర్భంగా బనగానపల్లెలోని పోలీస్ స్టేషన్ ముందు గల కాత్యాయని మెడికల్ అండ్ సర్జికల్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, బనగానపల్లె సబ్ బ్రాంచ్ కన్వీనర్ సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు. దస్తగిరి పర్ల, మారుతి కుమార్ గార్లు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్




సొసైటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో గౌరవ మంత్రివర్యులు బీసీ సహకారంతో విస్తృత సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా 650 విలువ చేసే ఎంఎంఆర్ ఉచిత టీకా కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టడం జరిగిందని, ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సీ ఎన్ ఆనంద్ ఎంబీబీఎస్ ఈ వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తారని, బనగానపల్లె మండల తహసీల్దారు నారాయణరెడ్డి సిఐలు ప్రవీణ్ కుమార్ మంజునాథరెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ శిబిరంలో ముందుగా పేర్లు నమోదు చేయించుకున్న 9 నెలలు వయసు నుండి 14 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్కరు టీకా వేయించుకోవచ్చని, వచ్చేటప్పుడు వారి పాత రిపోర్ట్స్ ఫైల్స్ తీసుకొని రావాలని, అలాగే క్రింది నంబర్ల ద్వారా లేదా స్వయంగా వచ్చి కాత్యాయని మెడికల్ అండ్ సర్జికల్స్ నందు పేర్లు నమోదు చేయించాలని తెలిపారు.
పోన్ నంబర్స్ 7799577077, 9963776762, 9441455295 ఫోన్ చేసి పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

## ఉత్తర భారతంలో క్షీణిస్తున్న గాలిలో నాణ్యత

### ప్రజలకు కళ్లమంటలు, తలనొప్పి వంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు

న్యూఢిల్లీ,నవంబర్ 20ఆంధ్ర ప్రగతి:
దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ, యూపీ, నోయిడా, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత సూచీ క్షీణించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 450కుపైనే నమోదవుతోంది. తీవ్ర వాయు కాలుష్యంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కళ్ల మంటలు, తలనొప్పి వంటి పలు అనారోగ్య పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో పలు నగరాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటున్నాయి. దేశంలోని దాదాపు తొమ్మిది నగరాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ చాలా మంచి కేటగిరీలో ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. అతి తక్కువ కాలుష్య నగరాల జాబితాలో మిజోరాంలోని



ఐజ్వాల్ తొలి స్థానంలో ఉంది. ఐజ్వాల్‌లో గాలి నాణ్యత సూచీ 26 వద్ద నమోదైంది. దీన్ని మంచి కేటగిరీ కింద భావిస్తారు. దీంతో అక్కడి నివాసితులు స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ.. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ఐజ్వాల్ తర్వాత సిక్కింలోని గ్యాంగ్‌టక్, మేఘాలయాలోని షిల్లాంగ్ వరుసగా రెండు, మూడు స్థానాలో నిలిచాయి. ఈ నగరాల్లో ఏక్యూఐ లెవల్స్ వరుసగా 35, 36 వద్ద నమోదయ్యాయి. ఆ తర్వాత అస్సాంలోని గువాహటిలో 40, కర్ణాటకలోని చామరాజనగర్ 41, బాగల్‌కోట్‌లో 42, కేరళ త్రిస్సూర్‌లో 43, అరుణాచల్ ప్రదేశ్‌లోని నహర్లగన్‌లో 51, అస్సాం నాగాన్ నగరంలో ఏక్యూఐ లెవల్స్ 53తో సంతృప్తికరంగా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీ అత్యంత కాలుష్య నగరాల్లో తొలి స్థానంలో ఉంది. ఇక్కడ గాలి నాణ్యత సూచీ తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. బుధవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 422 వద్ద నమోదైంది. మంగళవారంతో పోలిస్తే.. నేడు ఏక్యూఐ లెవల్స్ 494 నుంచి 422కి పడిపోయింది. అయినప్పటికీ ఇంకా ప్రమాదకర విభాగంలోనే ఉంది.

## నూతన పాలక మండలి నిర్ణయాలు అద్భుతం..

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

తిరుమల నవంబర్ 20ఆంధ్ర ప్రగతి:
నూతన పాలక మండలి అద్భుతమైన నిర్ణయాలు తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి శ్రీవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి ఈ అద్భుతమైన నిర్ణయాలు తీసుకున్న టీటీడీ బోర్డుకు, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%ొూ% ప్రముఖ దేవస్థానాల్లో అన్యమతస్థులు ఉండటం వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అన్యమతస్తులను ప్రభుత్వ రంగంలో బదిలీ చేయాలనే నిర్ణయం శుభదాయకమన్నారు. హిందూ దేవాలయాల్లో హిందువులే విధులు నిర్వహించాలన్నారు. అన్యమతస్తులు ఉండటం వల్ల అభిప్రాయ బేధాలు వస్తున్నాయన్నారు. తిరుమలలో రాజకీయ ఉపన్యాసాలు, ప్రసంగాలను నిషేధించడం శుభపరిణామమన్నారు. రాజకీయ పరమైన కార్యక్రమాలు చేపడితే శిక్ష విధించేలా పాలకమండలి చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు తుంగలో తొక్కిన వారిపై ప్రివిలేజ్, దర్శన విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. కొన్ని సంఘటనలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు గతంలో దెబ్బతిన్నాయన్నారు. తిరుమల పర్యాటక కేంద్రం కాదు%ొూ% హిందూ




దేవతలపై విశ్వాసం విధేయత ఉండే వాళ్లకే దర్శనం కల్పించడం హర్షణీయమన్నారు. స్థానికులకు దర్శన సదుపాయం కల్పించడం మంచి నిర్ణయమన్నారు.